# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం

**సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, జనవరి 16 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సజావుగా సాగేందుకు సహకరించిన జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, కిందిస్థాయి సిబ్బందికి, పోలీసు శాఖకు, బహిరంగ సభలో పాల్గొన్న ప్రజలకు, అలాగే సహకరించిన ప్రజా ప్రతినిధులకు కలెక్టర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.




శనివారం 17-1-2026 | పేజీలు: 16

# సదర్మాట్ బ్యారేజీ ద్వారా వేల ఎకరాలకు సాగునీరు




7లో

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 16 ,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామ సమీపంలో నిర్మించిన సదర్మాట్ బ్యారేజీని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సదర్మాట్ బ్యారేజీ ద్వారా వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. 2016 అక్టోబర్‌లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టును 676.592 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించగా, ఇందుకోసం 1,176 ఎకరాల భూమిని సేకరించారని పేర్కొన్నారు. ఈ బ్యారేజీ ద్వారా నిర్మల్ జిల్లా కడెం, ఖానాపూర్



# ప్రభుత్వ ధనాన్ని కొందరు కూని చేసే పని నిజాయితే అయితే... అర్ధరాత్రి ఎందుకో..



2లో

# నిర్మల్ "ప్రజా పాలన- ప్రగతి బాట" బహిరంగ సభలో

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయాలవెల్లడి
- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధానిమోడీని బరాబర్ కలుస్తా
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంటే నాకు ప్రత్యేక అభిమానం
- జల్ జంగల్ జమీన్ అని నినదించిన ఉద్యమ పోరాటాల గడ్డ ఇది
- బాసర జ్ఞాన సరస్వతి కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం
- మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధి కాంక్షించే వ్యక్తులను గెలిపించాలి
- ఆద్యాంతం ఉత్కంఠ గా సాగిన సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం



10లో

# సంక్రాంతి సందర్భంగా రాంనగర్ లో ముగ్గుల పోటీలు

**జన్నారం,జనవరి16(ప్రజాజ్యోతి):** సంక్రాంతి పండుగ సందర్భంగా జన్నారం మండలం పొనకల్ మేజర్ పంచాయతీ రాంనగర్ కాలనీలో కీర్తిశేషులు పోతు శంకర్ జ్ఞాపకార్థం నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఏ పోటీలు నిర్వహించిన గెలుపు ఓటములు సహజమని, ఓటమి గెలుపునకు సోపానాలని మాజీ పొనకల్ సర్పంచ్ జక్కు భూమేష్ అన్నారు. ఈ కాలనీలో 96 మంది మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ప్రథమ బహుమతి మదిరే కవిత, ద్వితీయ బహుమతి చిలువేరి నిరోషా, తృతీయ బహుమతి జోరిగే సునీత లు కైవసం చేసుకున్నారు. ఈ పోటీలకు బహుమతుల ప్రధానం కోసం మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, పొనకల్ రెండవ వార్డ్ సభ్యులు పిల్లి మల్లయ్య, పొనకల్ మూడో వార్డు సభ్యులు జాజాల లతా శ్రీకాంత్ లు సహాయ సహకారాలందించారు. ఈ సందర్భంగా భూమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, దీనికి తాను ఎప్పుడూ సహకరించడం జరుగుతుందని, ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ



సందర్భంగా జక్కు భూమేష్ జన్మదిన సందర్భంగా ఇదే కార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ముగ్గుల పోటీలో ముగ్గురే కాకుండా మరో ఐదుగురికి సైతం కన్సోలేషన్ బహుమతులు సైతం అందజేశారు. మిగతా అందరికీ పార్టిసిపేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరి నర్సయ్య, మహేంద్ర సంఘం మండల కోశాధికారి పిల్లి మల్లయ్య, మండల ఉపాధ్యక్షులు పర్ల కనకయ్య, మహేంద్ర యూత్ అధ్యక్ష కార్యదర్శులు సంద కృష్ణ, చిలువేరి సుధీర్ కుమార్, పోతు సురేష్, పర్ల శంకర్, మదిరె సతీష్, కనికరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధనాన్ని కొందరు కూని చేసే పని నిజాయితే అయితే... అర్ధరాత్రి ఎందుకో..



**ఆదా మరచి... జేసిబితో, ట్రాక్టర్లతో కెనాల్ కాలువ ఇరువైపులా రహస్య మంతనాలు**

**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలోని విచ్చలవిడిగా అక్రమంగా ప్రభుత్వ ధనాన్ని కొందరు కూని చేస్తున్నట్లు సమాచారం.చేసే పనిలో నిజాయితీ ఉంటే ఆ పని అర్ధరాత్రి చేయాల్సిన పనేమని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.ఒకరోజు తప్పితే మరో రోజు మరో రోజు తప్పితే ఇంకో పదోవ రోజు ఇలా ఆదా మరిచి ప్రభుత్వ సొమ్ముకు కొందరు తమ సొంత వ్యాపారానికి ప్రభుత్వ ధనాన్ని గండి కొడుతున్నారని కొందరు భావిస్తున్నారు. కొమురంభీం ప్రాజెక్ట్ కాలువ ఇరువైపులా తవ్వకాల్లో వెలువడిన మట్టిని నిబంధనలకు విరుద్ధంగా ఇందిరమ్మ ఇళ్ల పేరిట,పొలాల్లో డంపింగ్ చేయడంపై పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. కెనాల్ కాలువ ఇరువైపులా తవ్వకాల్లో కెనాల్ కాలువ పూర్తిగా దెబ్బతింటుందని మట్టి మాఫియా నిబంధనలు కొసమెరుపు అయితే.. తరలింపు పక్కదారి పడుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మట్టి తరలింపు,మాఫియా పై అధికారులు రాత్రి పూట నిఘా పెట్టాల్సిన అవసరం



ఎంతైనా ఉందని స్థానికులు తెలిపారు. కెనాల్ కాలువ ప్రాజెక్ట్ పనుల్లో భాగంగా తీసిన మట్టిని అనుమతులు లేకుండా ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించడం,అధికంగా ఇతరులకు దాన్ని అధిక ధరకు అమ్మడం,ప్రభుత్వ ధనాన్ని కూని చేసి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వెలి వెత్తుతున్నాయి. అక్రమంగా మట్టిని తరలించడం కాకా కెనాల్ కాలువను సైతం ద్వంసం చేసి ఇరువైపులా ఉన్న మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధుల జోక్యంతో కొంతమంది స్థానిక నాయకులు, అధికారులు కుమ్మక్కై ఈ మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపణలు లేకపోవడం గమనార్హం. వాంకిడి మండల వ్యాప్తంగా మట్టి మాఫియా తరలింపుపై మరిన్ని కోణాల్లో తేలాల్సి ఉంది. ప్రస్తుతం మట్టి తరలించిన అనంతరం కెనాల్ కాలువ దుస్థితిని చిత్రాల్లో చూడొచ్చు!.నిత్యం మట్టి ట్రాక్టర్లు, జేసిబిలు నడవడంతో పలు గ్రామాల రహదారి రోడ్లు బొందలు పడి పాడవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిర్లక్ష్యంగా మట్టిని తరలించే ట్రాక్టర్లు పలు జాగ్రత్తలు పాటించకుండా అధిక లోడుతో మట్టిని తీసుకెళు న్న క్రమంలో వెనకాల నుంచి వస్తున్న ద్విచక్రవాహన దారులు, పాదచారుల కళ్ళలో మట్టి రాళ్లు పడి కళ్ళు మంట పడుతున్నాయని ప్రజలు తెలిపారు. కనీసం మట్టితో వెళ్తున్న ట్రాక్టర్లు కవర్లు కప్పుకుని తీసుకెల్లాలని కోరుతున్నారు. వెనకాల ప్రయాణంలో చిన్నపిల్లలు ఉంటే తీవ్రస్థాయిలో ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాపోయారు. ఉన్నతాధి కారులు మట్టి తరలింపుపై నిఘా,నిబంధనలు పెట్టి ప్రభుత్వ కెనాల్ కాలువలను ,ధనాన్ని,ప్రజల ఆరోగ్యాన్ని,పల్లె రహదారి రోడ్లన్నీ కాపాడాలని వేడుకుంటున్నారు.



# ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన బీజేపీ నాయకులు

**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ నియోజకవర్గం జైనూర్ మండలం పాట్నాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ ముఖ్య నాయకులు కుసం జ్యోతిరామ్, సిడం మాణిక్ రావు, మరియు ఆత్రం సుదర్శన్ బీఆర్ఎస్ పార్టీ విధి విధానాలు, ఎమ్మెల్యే కోవా లక్ష్మీ చేసే పార్టీ కార్యక్రమాలు, కార్యకర్తలపై చూపే అభిమానం, ఆప్యాయతకు ఆకర్షతులై ఎమ్మెల్యే నివాసంలో కోవాలక్ష్మీ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జైనూర్ మండల అధ్యక్షుడు లాల భాయ్, ఉప సర్పంచ్ విశ్వనాథ్,కామ్రే బబ్రూవాన్,పూసం మారు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నదే నా లక్ష్యం సర్పంచ్ వాడ్గురే సంతోష్

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 16 ప్రజా జ్యోతి:** సామెల గ్రామ పంచాయతీ పరిధిలో



శుక్రవారం సర్పంచ్ వాడ్గురే సంతోష్, పంచాయతీ కార్యదర్శి పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామంలోని వీధులు, డ్రైనేజీలు, చెత్త సేకరణ తదితర పారిశుధ్య కార్యక్రమాలను వారు సమీక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాడ్గురే సంతోష్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా శుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ పారిశు ధ్య సిబ్బంది పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామ అభివృద్ధిలో భాగంగా శుభ్రత కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచడంలో ప్రజల సహకారం కూడా అవసరమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు



# మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ చైర్మన్ స్థానాల్లో బీసీలకు కేటాయించిన సీట్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం



**మంచిర్యాల, 16, జనవరి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మరియు నగరపాలక సంస్థల్లో ఇవ్వాల్సిన స్థానాలు జనాభా దామాషా ప్రకారం ఇవ్వాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేశారు. మంచిర్యాల పట్టణంలోని ఐబి ప్రాంతంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర జనాభా లో 56 శాతం బీసీ జనాభా ఉన్నప్పటికీ మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ స్థానాలలో బీసీలకు అన్యాయమే జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 121 మున్సిపల్ చైర్మన్ స్థానాలు ఉంటే బీసీలకు కేటాయించింది కేవలం 38 స్థానాలు మాత్రమే అని, బీసీ జనాభా ప్రాతిపదికన 60 స్థానాలు కేటాయించాల్సిన స్థానాల్లో కేవలం 38 మాత్రమే కేటాయించడం అంటే బీసీల పట్ల వివక్ష అన్యాయం కాదా అని ప్రశ్నిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పది కార్పొరేషన్లు ఉంటే బీసీల జనాభా ప్రాతిపదికన కేటాయించాల్సిన స్థానాలు ఐదు అయితే కేటాయించిన స్థానాలు కేవలం మూడు మాత్రమే అంటే ,ఇది బీసీల పట్ల వివక్ష అని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితిగా అడుగుతున్నామన్నారు .మా జనాభా ఎంతో మా వాటా అంత కావాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ మా న్యాయమైన వాటా ఇవ్వకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా మాకు న్యాయం జరగాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శాఖపూరి భీమ్సేన్, చంద్రగిరి చంద్రమౌళి, రాజన్న, చారి, తన్నీరు భీమ్రావు, ఎగ్గన లింగన్న ,తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ సమస్యలను పరిష్కరించాలి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి
- మున్సిపల్ కార్పొరేషన్ ముందు నిరసన ,భారీగా ర్యాలీ



**మంచిర్యాల, 16, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు . మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టారు . మంచిర్యాల ఐబీ చౌరస్తా నుంచి ఓవర్ బ్రిడ్జి, శ్రీనివాస టాకీస్, ఆర్ పి రోడ్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు బీజేపీ శ్రేణులతో కలిసి ర్యాలీ చేపట్టిన అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు . కార్పొరేషన్ లో ఉన్న సమస్యలు శాశ్వత డంప్ యార్డ్, లక్ష్మిటాకీస్– రాజీవ్ నగర్ రైల్వే వంతెన నిర్మాణం, గోదావరి పై వంతెన నిర్మాణం, కాలనీల్లో డ్రైనేజీ, రోడ్ల, సింగరేణి పట్టాల సమస్యలు పరిష్కారించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కార్పొరేషన్ అధికారులకు రఘునాథ్ మెమోరాండం అందజేశారు .ఈ నిరసన బీజేపీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ర్యాలీ గా బయలుదేరి మంచిర్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఈ సందర్భంగా మాట్లాడుతూ. మంచిర్యాల కార్పొరేషన్ గా మారినప్పటికీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, అని పట్టణం అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో ఇక్కడి ఎంఎల్ఏ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని గెలిచి రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, గాజుల ముఖేష్ గౌడ్, రంగ శ్రీశైలం, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, ఎనగందుల కృష్ణ మూర్తి, ఆకుల అశోక్ వర్ధన్, బియ్యాల సతీష్ రావు, పుదరి రాంచందర్, రాకేష్ రెన్వ, కొండవీటి తిరుమల, తూటి సరస్వతి, గద్దం స్వామి రెడ్డి, బొలిశెట్టి అశ్విన్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మహారాష్ట్ర నుండి37ఆవులను రవాణా చేస్తుండగా కోర్సినిసమీపంలో పట్టుకున్న పోలీసులు...

**చింతల మానేపల్లి:జనవరి 15,(ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కాగజ్ నగర్ డిఎస్పీ ఆదేశానుసారం కౌటాల సిఐ పర్యవేక్షణలో చింతలమానెపల్లి మండలం కోర్సినీ గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న 37 ఆవులను పట్టుకోవడం జరిగింది. మహారాష్ట్ర నుండి కోర్సినీ మీదుగా ఆవులను అక్రమ రవాణా చేస్తున్న 1.ఎండీ పసిఉల్ల ఖాన్ 2.జేడిపల్లి పోశం 3..రాహాజీ మద్దె 4.జెడిపల్లి రాజు 5.జేడిపల్లి పంకజ్ అనే ఐదుగురిని పట్టుకోగా ముగ్గురు వ్యక్తులను కోర్టులో హాజరు పరచడం జరిగిందని, మొత్తం ఐదు గురిపై కేసు నమోదు చేయడం జరిగిందని, చింతల మానేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఇస్లావత్ నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు..



# ఆరోగ్యమే మహాభాగ్యం ...

**కోమరంభీం జనవరి17(ప్రజాజ్యోతి):** బెజ్జూర్ మండలకేంద్రంలో శుక్రవారం ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన , సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు.ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మారుమూల ప్రాంతంలో దంత వైద్య సేవలు అందించడానికి టిడి ఎస్ ఏ ముందుకు రావడం అభినందనీయం అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంహర్షనీయమన్నారు. మారుమూల బెజ్జూరులో దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ప్రజలు ఆరోగ్య విషయంలో కలుజాగ్రత్తలు పాటించాలని నిర్లక్ష్యం చేయొద్దని, తంబాకు, గుట్కాలు, వస్తున్నాయని ప్రజలు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ మణిదీప్ బాలుసాని, బెజ్జూరు ప్రాథమిక ఆసుపత్రి డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్లు శ్రీనివాస్, కీర్తి, సామల రసజ్ఞ, హర్షిని, సఫియా, సర్పంచులు దుర్గం సరోజ, కుమ్మరి రామకృష్ణ, ఉప సర్పంచ్ గూడ రాకేష్, బిజెపి మండలాధ్యక్షుడు తిరుపతి, మాజీ ఎంపీపీ మనోహర్ గౌడ్, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి:ఎస్పీ

**జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు "అరైవ్ అలైవ్ కార్యక్రమం**

**ఈ నెల 27 వరకు నిర్వహణ ప్రజల రక్షణ, భద్రత యే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశ్యం**

**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు "అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న దృష్ట్యా ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను విధిగా పాటించాలని సూచించారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, అలాగే నాలుగు చక్రాల వాహనాలు నడిపే వారు సీట్ బెల్ట్ వినియోగించాలి అని తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వంటి భద్రతా చర్యలు ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం నుంచి రక్షణ కల్పిస్తాయని వివరించారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగించడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యల వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటికి దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు.అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం ఈ రోజు నుండి ఈ నెల 27 వ తేదీ వరకు కొనసాగుతుందని, ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి, రోడ్డు భద్రతా నియమాలను పాటించి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని, ప్రజల భద్రత యే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశమని జిల్లా ఎస్పీ నితిక పంత్ అన్నారు.



## ముల్కల్ల గ్రామ దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు

**మంచిర్యాల, 16, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్ల గ్రామంలో స్వయంభూగా వెలసిన దుర్గామాత అమ్మవారిని సకుటుంబ సమేతంగా శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్-ఉదయదంపతులు దర్శించుకుని,ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముల్కల్ల గ్రామ మాజీ సర్పంచ్ మంచాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గడ్డం లత-తిరుపతి,శేఖర్ , ముల్కల్ల గ్రామస్తులు పాల్గొన్నారు .



## ప్రేమ ప్రవాహిని రథానికి ఘన స్వాగతం.

**జన్నారం,జనవరి16(ప్రజాజ్యోతి):** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన దివ్య సందేశాన్ని ప్రజలకు చేరవేయడానికి బయలుదేరిన 'ప్రేమ ప్రవాహిని' దివ్య రథం శుక్రవారం రోజున జన్నారం మండలానికి చేరుకుంది.మండల సత్యసాయి సేవా సమితి సభ్యులు ప్రేమ ప్రవాహిని రథానికి ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని రామాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు డప్పు చప్పులతో, ఒగ్గు కళాకారుల నృత్యాలతో,మహిళల కోలాటలతో మంగళ హారతుల మధ్య సత్య సాయి బాబా ప్రేమ ప్రవాహిని రథాన్ని ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికపై భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు" అనే బాబా దివ్య సందేశాన్ని దేశంలోని అన్ని ప్రాంతాల



ప్రజలకు చేర్చడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమని, సేవా,ప్రేమ,దయ గుణాలు ఉన్నవారు సత్యసాయి సేవా సమితి సభ్యులని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు గంప రవీందర్,రంగ భూమన్న, దొంతుల మల్లేష్, గుండ రమేష్ రంగమోహన్, రంగ శ్రీనివాస్ సత్యసాయి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రైతు అభివృద్ధే ప్రభుత్వధ్యేయం

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుము ల రేవంత్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 16, (ప్రజా జ్యోతి):** రైతు అభివృద్ధే ప్రభుత్వ ధ్యే యమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నా రు. శుక్రవారం భోరజ్ మండ లం హాతిగట్ గ్రామంలోని చనా క-కోరాట పంప్ హౌస్ హౌస్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ల తో కలిసి బటన్ నొక్కి ప్రారంభించి, లోయర్ పెన్ గంగ ప్రాజె క్టు ప్రధాన కాలువకు నీటిని వి డుదల చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుము ల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభు త్వం అనేక పథకాలను అమ లు చేస్తుందని, రైతు అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుంద ని తెలిపారు. ఆదిలాబాద్ అడ వుల జిల్లా వర్షాధార వ్యవసా య సాగు చేస్తుందని, ప్రజల త్రాగునీరు, సాగునీటి సమస్య లకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు చేప ట్టిందని తెలిపారు. సంవత్సరా లుగా పెండింగ్ ఉన్న ప్రజల సు దీర్ఘ స్వప్నం పెన్ గంగ ప్రాజెక్టు ను సాకారం చేసిందని తెలిపా రు. ప్రభుత్వం 1 వేయి 891 కో ట్ల రూపాయల వ్యయంతో పరి పాలన అనుమతులు మంజూ రు చేయగా 5.12 టి.ఎం.సి. ల నీటిని వినియోగించుకునే వి ధంగా చనాక- కొరాటా బ్యారే జీతో పాటు పెన్ గంగ ప్రాజెక్టు రూపకల్పన చేయబడిందని, ఈ ప్రాజెక్టు ద్వారా ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ రూర ల్, బీంపూర్, జైనథ్, బేల మం డలాలలోని 89 గ్రామాలలో 51 వేల ఎకరాలకు సాగునీరు, ఈ ప్రాంతాల ప్రజలకు త్రాగు నీరు అందించే విధంగా ప్రణా ళిక రూపొందించడం జరిగింద ని తెలిపారు. ఈ క్రమంలో ఆ య కట్టుకు నీటిని అందించేం దుకు డి14 నుండి డి19 గల ఉప కాలువల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ప్రాజె క్టులు భాగంగా నీటిని నిల్వ చే సేందుకు పిప్పలకోటి బ్యాలె న్సింగ్ జలాశయం నిర్మాణ ప నులు జరుగుతున్నాయని తెలి పారు. చనాక



కొరాట బ్యారేజ్ కు అనుబంధంగా ప్రధాన కాలు వ, మోటార్లతో పంపు హౌస్ ప నులు కొనసాగుతున్నాయని, తాంసి, భీంపూర్ మండలాల లోని 15 గ్రామాలలో గల 13 వేల 500 ఎకరాల నూతన ఆ యకట్టును వృద్ధిలోకి తీసుకు వచ్చేందుకు 368 కోట్ల రూపా యలతో పరిపాలన అనుమ తులు మంజూరు చేయడం జ రిగిందని తెలిపారు. లోయర్ పెన్ గంగ ప్రాజెక్టుకు అనుబం ధంగా ప్రధాన కాలువ 47 కి. మీ. నుండి 89.90 వరకు, డి స్ట్రిబ్యూటరీ కాలువలు డి14 నుండి డి26 వరకు, పిప్పల్ కోటి నిల్వ జలాశయం నిర్మా ణం ద్వారా తాంసి, బీంపూర్, ఆదిలాబాద్, జైనథ్, బేల మం డలాలలో గల 75 గ్రామాలలో 51 వేల నూతన ఆయకట్టును వృద్ధిలోకి తీసుకురావడం కొర కు 1 వేయి 227 కోటి రూపా యలు పరిపాలనాపరమైన అ నుమతులు మంజూరు చేయ డం జరిగిందని తెలిపారు. అభి వృద్ధి పనులకు గాను 3 వేల 313 ఎకరాల భూ సేకరణ అవ సరం ఉండగా ఇప్పటివరకు 1 వేయి 545 ఎకరాల భూమి సే కరించి 117 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని తెలి పారు. ప్రధాన కాలువ నిర్మా ణంలో భాగంగా 138 కట్టడా లు చేపట్టడం జరిగిందని, సా త్నాల నదిపై 1.675 కిలోమీట ర్ల మేర నిర్మించిన ప్రీకాస్ట్ పోస్ట్ టెన్షన్ వయాడక్ట్ కొరకు 259.81 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలి పా రు. ఉపకాలవల నిర్మాణం చేపట్టి నూతన ఆయకట్టు విస్తీ ర్ణాన్ని పెంపొందించడంతో రైతు లకు ఎంతో మేలు చేకూరుతుం దని తెలిపారు.



## చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉంటాం

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్**

**మంచిర్యాల, 16, జనవరి ( ప్రజా జ్యోతి ):** చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు హారతులతో స్వాగతం పలికారు . రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, అతి తక్కువ కాలంలో నియోజకవర్గంలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువల అభివృద్ధి చేపట్టడంతో పాటు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , సంబధిత అధికారులు పాల్గొన్నారు .

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తుది పోలింగ్ స్టేషన్ల జాబితా విడుదల

**మంచిర్యాల, 16, జనవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి, హైదరాబాదు, శ్రీయుత సంచాలకులు పురపాలక పరిపాలన శాఖ, హైదరాబాద్ ల ఆదేశాల ప్రకారం మున్సిపల్ సాధారణ ఎన్నికలు -2025 నిర్వహణ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ల తుది పోలింగ్ స్టేషన్లో జాబితాను శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 60 డివిజన్ల తుది పోలీస్ స్టేషన్లో జాబితా శుక్రవారం కార్యాలయం ఆవరణలో ప్రచురణ చేయడం జరిగిందని మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ కే సంపత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సంపత్ కుమార్ తో పాటు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బి సంపత్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ బి శ్యాంసుందర్, మేనేజర్ ఎస్ కరుణాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కరెంట్ షాక్ పెట్టి చంపడానికి ప్రయత్నించిన ఐదుగురి అరెస్ట్.



**జన్నారం,జనవరి16(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని లింగయ్యపల్లె గ్రామానికి చెందిన ఉడుతల చిన్న లింగయ్య అనే వ్యక్తి మంత్రాలు చేస్తున్నాడని అనుమానంతో కరెంట్ షాక్ పెట్టి చంపడానికి ప్రయత్నించిన ఐదుగురిని అరెస్టు చేసే డిమాండ్ కి తరలించినట్లు జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.ఎస్.ఐ అనూష తెలిపిన వివరాల ప్రకారం లింగయ్య పల్లి గ్రామానికి చెందిన ఉడతల చిన్న గంగయ్య తన గొర్రెల మేత కోసమని కొత్త పుట్టి గూడ గ్రామంలో దొడ్డి వేసుకొని అక్కడే పడుకుంటాడు. ఈనెల 12వ తేదీ అర్ధరాత్రి ఒకటి గంట సమయంలో కొత్త పుట్టిగూడ గ్రామానికి చెందిన ఆత్రం తిరుపతి తన తండ్రి మరణానికి, తన గొర్రెలు చనిపోవడానికి మరియు అతని తమ్ముడి పిచ్చి ప్రవర్తనకి కారణం మంత్రాలే కారణమని అనుకున్నాడు. అదే గ్రామానికి చెందిన ఆత్రం అర్జున్,లింగయ్యపల్లె గ్రామనికి చెందిన మెరుగు మహేష్,ఉడుతల మల్లేష్ ల గొర్రెలు చనిపోవడానికి, కుటుంబ సభ్యులకు అనారోగ్య సమస్యలు రావడానికి కారణం మంత్రలేనని అనుకున్నారు. దండపల్లి మండలం మొకాసిగూడ గ్రామానికి చెందిన కోవా ఆదిరావు అను వ్యక్తితో ఆ నలుగురు కలిసి గొర్రెల మృతికి మరియు కుటుంబ సభ్యుల అనారోగ్యం పాలవడానికి కారణం మంత్రాల అనుకొని అట్టి మంత్రాలను లింగయ్య పల్లె గ్రామానికి చెందిన ఉడుతల చిన్న గంగయ్య చేస్తున్నాడని అనుమానంతో అతని చంపేస్తే ఏ సమస్యలు రావు అనుకొని ముందస్తు ప్రణాళిక ప్రకారం కరెంటు వైర్ పెట్టి చంపడానికి పథకం పని చంపడానికి ప్రయత్నించిన వారిపై ఫిర్యాదుదారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపచ్చగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై అనూష తెలిపారు

# ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలి

**సోనాపూర్ గ్రామం లో జిల్లా పోలీస్ కళాబృందం ప్రజా అవగాహన**




**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రజాజ్యోతి):** జిల్లా ఎస్పీ నితికా పంత్,ఏఎస్పీ ఆసిఫాబాద్ చిత్తరంజన్ ఆదేశాల మేరకు వాంకిడి మండలం సోనాపూర్ గ్రామంలో జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం కళాకారులు వివిధ నాటకాలు, జానపద పాటలు, సందేశాత్మక ప్రదర్శనలు ద్వారా యువతకు, గ్రామ ప్రజలకు పలు సామాజిక అంశాలపై అవగాహన కలిగించారు. ముఖ్యంగా రోడ్డు భద్రతా నియమాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు, మహిళలు, పిల్లల భద్రత చట్టాలపై అవగాహన, పోలీస్ శాఖతో ప్రజల సహకారం వంటి అంశాలను కళాత్మకంగా వివరించి ప్రజలను చైతన్యవంతులను చేశారు.ఈ సందర్భంగా వాంకిడి ఎస్ఐ మహేందర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని, సామాజిక సమస్యల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఏదైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# సీఎంకు స్వాగతం పలికిన అజ్మీరా శ్యామ్ నాయక్



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 16 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డి గారు నిర్మల్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గాలి మోటార్ దిగిన ముఖ్యమంత్రికి స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ముఖ్యమంత్రికి శాలువా కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమాల నిమిత్తం తొందరలో ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి గారు శ్యామ్ నాయక్ గారిని ఆప్యాయంగా పలకరించి ఆసిఫాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పరిస్థితులు, పార్టీ స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ గారు నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రధాన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆసిఫాబాద్--ఉట్నూర్ నూతన రహదారి పనులను వేగవంతం చేయాలని, గుండి--లకమాపూర్--అనార్‌పల్లి ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న వంతెనల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. స్పందించిన ముఖ్యమంత్రి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శ్యామ్ నాయక్ గారు తెలిపారు. ఈ భేటీ ఆసిఫాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కీలకంగా మారుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు.




# మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ 60 డివిజన్లకు రిజర్వేషన్లు ఖరారు

**మంచిర్యాల, 16, జనవరి ( ప్రజా జ్యోతి ):** త్వరలో జరగనున్న మున్సిపల్ ,మునిపాల్ కార్పోరేషన్ ఎన్నికల ల్లో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. వాటి వివరాలను సంబంధిత అధికారులు తెలిపారు. పూర్తి వివరాల ప్రకారం ఎస్టీలకు 1( జనరల్), ఎస్సీలకు 9 కేటాయించగా ఇందులో జనరల్ 5, మహిళలు నాలుగు గా ఉన్నాయి. ఇక బీసీలకు అత్యధికంగా మహిళలకు 10, జనరల్ -10 మొత్తంగా 20 డివిజన్లను కేటాయించారు. అలాగే జనరల్ మహిళలకు 16, అన్ రిజర్వుడు కింద 14 డివిజన్లను జనరల్ గా ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ రిజర్వేషన్ల ను డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్ కేటాయించగా, ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లను కేటాయించడం జరిగింది.

# క్రమ శిక్షణ,భద్యత కొరకే ఎస్ ఎస్ డి క్యాడర్ క్యాంప్

**తెలంగాణ రాష్ట్ర మాస్టర్ ట్రైనర్ గోవర్ధన్**

**వాంకిడి,జనవరి 16(ప్రజా జ్యోతి ):** సమాజంలోని యువకులకు, విద్యార్థులకు క్రమ శిక్షణ, భద్యత కొరకే ఎస్ఎస్డి క్యాడర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మాస్టర్ ట్రైనర్ జిల్లా గోవర్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం నుండి వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ద విహార్ లో ప్రారంభమైన 5 రోజుల సమతా సైనిక్ దళ్ (ఎస్ఎస్ డి )క్యాడర్ క్యాంప్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.ఎస్ ఎస్ డి క్యాంపెనింగ్ (స్టడీ, సర్వీస్, డెవలప్‌మెంట్) వల్ల అనేక లాభాలు ఉన్నాయి. క్యాంపెనింగ్ విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవాన్ని అందిస్తుందని ,ఇది వారి విద్యా పాఠ్యాంశాలను బలోపేతం చేస్తుందని,విద్యార్థులు సామాజిక సేవలో పాల్గొనడం ద్వారా సామాజిక బాధ్యతను అర్థం చేసుకుంటారని, క్యాంపెనింగ్ ద్వారా విద్యార్థులకు నాయకత్వం, సమస్య పరిష్కారం, టీమ్‌వర్క్ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చెంది,నెట్‌వర్కింగ్ అవకాశాలు విద్యార్థులు వివిధ సంస్థలు మరియు వ్యక్తులతో ఏర్పరచుకుంటారని అయన పెర్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎస్ డి క్యాడర్ కమాండర్ దీక్షా కోబ్రగడే,సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, అంబేద్కర్ సంఘం కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ్ పెద్ద మనుషులు శ్యామ్ రావు లహుజీ దుర్వే, రాజేశ్వర్, నాయకులు బల్వంత్, విద్యాసాగర్,అరుణ్ ,రమేష్, మనోజ్, ఇంద్రజీత్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్కంఠగా జరిగిన కత్తెరసాల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్



**మంచిర్యాల, 16, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలోని కత్తెర శాల లో శుక్రవారం జరిగిన కత్తెరసాల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ గా జరిగింది అద్భుతమైన ఆట తీరుతో సుందరశాల - దుగ్నేపల్లి జట్లు ఆకట్టుకున్నాయి. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్ లో ఫైనల్ ఓవర్ లో ఘన విజయం సాధించిన దుగ్నేపల్లి టీమ్ కు, రన్నర్ సుందరశాల టీం లకు ట్రోఫీ, ప్రైజ్ మనీ లను కత్తెరశాల సర్పంచ్ శ్రీమతి. శ్రీ చేతెల్లి పద్మ మోహన్ రెడ్డి, నిర్వాహకులు బాల్నేమల్ల రెడ్డి, సమ్మిరెడ్డి లు అందజేశారు. ఈ కార్యక్రమం లో కత్తెరశాల ఉప సర్పంచ్ రాతిపల్లి రాజు భాయ్ మల్లేష్, వార్డు సభ్యులు కూకట్ల బాపు, అంగ సంపత్, రంగు మౌనిక మధుకర్, సుంకరి మల్లేష్, సాయిని మణెమ్మ, కత్తెరశాల మాజీ సర్పంచ్ తోట మధుకర్, సుందర్శాల సర్పంచ్ రామ్ గోపాల్ రెడ్డి, ఖచెన్నూరు రైతు సమన్వయ కమిటీమాజీ చైర్మన్ రత్న సమ్మిరెడ్డి సీనియర్ ప్లేయర్స్, నాయకులుఆర్గనైజర్లు సుంకరి, రంగు మధుకర్, ఐత రాజు, బొద్దున సంపత్, బొద్దున సాయి కుమార్,బాల్నే శ్రావణ్ బాల్నే ప్రణీత్ లు పాల్గొన్నారు.

# దర్శించుకుని ప్రత్యేక పూజలు:ఎమ్మెల్యే



**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి కెరమెరి మండలం సావర్ ఖేడ గ్రామంలో జరిగిన శ్రీ పోతురాజు ధర్మరాజుల జాతర మహోత్సవంలో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోతురాజును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతరలో భాగంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను సందర్శించి, క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిని ఉత్సాహపరిచారు. జాతరలో ఎమ్మెల్యే అక్కడి మహిళలతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేస్తూ అందరినీ అలరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కెరమెరి మండల అధ్యక్షుడు రాథోడ్ అంబాజీ, సావర్ ఖేడ సర్పంచ్ అంబారావు,కెరమెరి సర్పంచ్ ఆనందరావు, మాజీ జడ్పీటీసీ దుర్పత బాయి, మాజీ ఎంపీపీ మోతిరాం,మాజీ వైస్ ఎంపీపీ కలాం, భగవంతరావు, భక్తులు, పాల్గొన్నారు.

## విన్నర్ లకు, రన్నర్ లకు ట్రోఫీలు అందజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్

**మంచిర్యాల, 16,జనవరి (ప్రజాజ్యోతి):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్ల గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ మంచాల శ్రీనివాస్ తండ్రి జ్ఞాపకార్థం నిర్వహించిన మంచాల భీమయ్య ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో విజయం సాధించిన విజేతలు, రన్నర్ లకు ట్రోఫీలను శు క్రవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముల్కల్ల మాజీ ఎంపీటీసీ గడ్డం లతా-శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ముల్కల్ల అధ్యక్షులు కుడుక సత్యం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎన్నికలు ఏవైనా గెలుపు బీజేపీ దే.

**బీజేపీ గెలుపును ఎవరు ఆపలేరు.**

**జన్నారం,జనవరి16(ప్రజాజ్యోతి) :** ఎన్నికలు ఏవైనా గెలుపు బీజేపీ దేనని, బిజెపి గెలుపును ఎవరు ఆపలేరని బిజెపి మండల అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు అన్నారు. మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి భారీ విజయం సాధించినందున మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చూసి ప్రజలు బీజేపీ కి పట్టం కడుతున్నారని అన్నారు.ప్రధాని మోడీ భారత దేశాన్ని ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా నిలబెట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్,పొనకల్ ఉప సర్పంచ్ అప్పాల జలపతి,బద్రి నాయక్,కొంతం శంకరయ్య,గోలి చందు,ఎంబడి సత్యం,దేవేందర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు






## ప్రజల ఆయుధంగా పేరుగాంచిన ప్రజాజ్యోతి

**మంచిర్యాలరూరల్ జనవరి16(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా హాజిపూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస రావు దేశపాండే చేతుల మీదుగా ప్రజాజ్యోతి దినపత్రిక క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ,ప్రజాజ్యోతి పత్రిక ఎప్పటికీ ప్రజల గొంతుగా నిలిచి, సమాజంలోని సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తోందని ప్రశంసించారు.ప్రజల హక్కుల కోసం,ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం పనిచేస్తున్న ప్రజాజ్యోతి నిజంగా ప్రజల ఆయుధమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సలామోద్దీన్, మండల రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రికల మూలంగానే ప్రజాస్వామ్యం నిలబడుతున్నది

- మంచిర్యాల బాలాజీ చెస్ట్ హాస్పిటల్ ఎం. డి. డా. కే. రాకేష్ రెడ్డి
- " ప్రజాజ్యోతి " పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**మంచిర్యాల, 16, జనవరి ( ప్రజా జ్యోతి ):** పత్రికల మూలంగానే ప్రజాస్వామ్యం నిలబడుతోందని మంచిర్యాల బాలాజీ చెస్ట్ హాస్పిటల్ ప్రముఖ ఎం. డి. డా. కే రాకేష్ రెడ్డి అన్నారు. " ప్రజాజ్యోతి" వార్తాపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను డా. కే రాకేష్ రెడ్డి ఆవిస్కరించారు. ప్రజల సమస్యలను, అలాగే వివిధ రకాల సమాజంలో నెలకొన్న సమస్యలను ప్రతిరోజు వివిధ రకాలుగా పత్రికల్లో రావడంతో విషయం అందరికీ సులభంగా అర్థం అవుతున్నాయని అన్నారు . అలాంటి కోవలోనే " ప్రజాజ్యోతి" దినపత్రిక యజమాన్యం, వాటిలో పనిచేస్తున్న పాత్రికేయులు నిరంతరం వెలికి తీస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ సమాజంలో, అలాగే ప్రజల్లో మరింత మార్పును తీసుకురావడానికి " ప్రజాజ్యోతి" పత్రిక కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, మంచిర్యాల " ప్రజాజ్యోతి" పత్రిక స్టాఫ్ రిపోర్టర్ సలామోద్దిన్ , ఆర్సి రిపోర్టర్ రాళ్ల బండి రాజన్న , రిపోర్టర్లు పాల్గొన్నారు .

## ప్రజా సమస్యల పరిష్కారంలో పెద్దన్న పాత్ర

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 16 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా లక్షెట్‌పేట్ మండల తహసీల్దార్ దిలీప్ హస్తాల మీదుగా ప్రజాజ్యోతి దినపత్రిక క్యాలెండర్‌ను గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దిలీప్ మాట్లాడుతూ, ప్రజాజ్యోతి పత్రిక ఎప్పటికీ ప్రజల గొంతుగా నిలిచి సమాజంలోని సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తోందని ప్రశంసించారు. ప్రజల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ప్రజాజ్యోతి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం పోరాడే ఈ పత్రిక నిజంగా ప్రజల ఆయుధమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సలామోద్దీన్,డిప్యూటీ తహసీల్దార్ మాధవి మండల రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సదర్మాట్ బ్యారేజీ ద్వారా వేల ఎకరాలకు సాగునీరు

మండలాల్లో 12 వేల ఎకరాలు, జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ప్రాంతాల్లో 5 వేల ఎకరాలు కలిపి మొత్తం 18,016 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో కడెం, ఖానాపూర్, కోరుట్ల మండలాల్లోని 34 గ్రామాల వ్యవసాయ భూములకు సాగునీరు అందనుందని వివరించారు. పాత సదర్మాట్ అనికట్, గంగానాలా ఆయకట్టు స్థిరీకరణకు 1.58 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నీటిని సాగు అవసరాలకు అనుగుణంగా విడుదల చేస్తామని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలతో పాటు, పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్



కుమార్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సదర్ మాట్ బ్యారేజ్ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవంలో బిఆర్ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ రావు హల్చల్



**ఖానాపూర్ జనవరి 16( ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కోరుట్ల టిఆర్ఎస్ శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ రావు హల్చల్ చేశారు అయితే ముఖ్యమంత్రి కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఎవరు హాజరు కారాదని పార్టీ అధిష్టానం ఆదేశించినట్లు తెలిసింది అయితే సదర్ మాట్ ట్ కెనాల్ తో కోరుట్ల నియోజకవర్గం లోని వేముల కుర్తి యామాపూర్ మూలరాంపూర్ తోపాటు తదితర గ్రామాల రైతాంగానికి సాగునీటికి స్వసంబంధాలు ఉన్నాయి ఈ మేరకు సంజయ్ కుమార్ ఎమ్మెల్యే నేరుగా ప్రారంభోత్సవ సార్ మార్ట్ బ్యారేజీ కార్యక్రమానికి వచ్చి ముఖ్యమంత్రి కి పలు విషయాలను తన నియోజకవర్గానికి చెందిన గ్రామాలకు నిరందే విధంగా చర్యలు తీసుకోవాలని చర్చించడం గమనార్హం అయితే ఈ మేరకు మ్యాప్ ను తయారు చేసుకొని ప్రత్యేకంగా నిర్మల్ జిల్లా వరదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డితో పాటు ముఖ్యమంత్రితో చర్చించడం మారింది చర్చ నియాంశంగా మారింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఖానాపూర్ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా పార్టీ అధ్యక్షులు వేడమ బొజ్జు పటేల్ లు చర్చల్లో బ్యారేజీ వద్దనే సలహాలను సీఎంకు వివరించారు ముఖ్యమంత్రి సభలో ప్రస్తావించిన విధంగా నియోజకవర్గాల అభివృద్ధికి పార్టీల కచ్చితంగా పని చేసుకోవాలని సూచించిన విధానం తూచా తప్పకుండా ఎమ్మెల్యే సంజయ్ రావు పాటించారని పలువురు వ్యాఖ్యానించారు

## చనాక -కొరాట ఎత్తిపోతల కు మోక్షం

### ప్రారంబించీన సిఎం రేవంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 16, (ప్రజా జ్యోతి):** ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తు న్న చనాక -కొరాట ఎత్తిపోతల పథకం కు ఎట్టకేలకు మోక్షం కలిగింది. ఆదిలాబాద్ జిల్లా లోని జైనథ్ మండలం హత్తి ఘాట్ వద్ద చనాక--కోరాట ఎ త్తిపోతల పథకాన్ని రాష్ట్ర ము ఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శు క్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుద ల శాఖ మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆదిలాబా ద్ పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్, జిల్లా కలె క్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్, ఆదిలాబాద్ శాసన సభ్య లు పాయల్ శంకర్, బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ తదితరు లు పాల్గొన్నారు.





## ఉమ్మడి జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షులు కొండాజి సాయి ప్రసాద్

**ఖానాపూర్ జనవరి 16 (ప్రజా జ్యోతి ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత విశ్వ విఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు ఎన్టీఆర్ 30 వ వర్ధంతి నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఈనెల 18 నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షులు కొండాజి సాయి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమం స్థానిక ఎన్టీఆర్ చౌక్ విద్యానగర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పిస్తామని, జిల్లాలోని ఎన్టీఆర్ అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కొండాజి సాయిప్రసాద్ కోరారు



## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి హెల్మెట్ తప్పనిసరి: కేరమేరి ఎస్సై ఎన్. మధుకర్

**కేరమేరి,జనవరి 16 (ప్రజా జ్యోతి):** కె.బి. ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి నితికా పంత్ గారి ఆదేశాల మేరకు కేరమేరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేరమేరి ఎస్సై ఎన్. మధుకర్ గారు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎన్. మధుకర్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక శాతం మరణాలు రోడ్డు ప్రమాదాల ద్వారానే జరుగుతున్నాయని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి ఎలాంటి వాహనాలు నడపకూడదని, కారు నడిపేటప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని హితవు పలికారు. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ రియాన్, వైద్య సిబ్బంది, నాయకులు కంబాల వినేష్, సీఐటీయూ మండల కన్వీనర్ ఆనంద్ రావు, చంద్రశేఖర్, రుద్రదాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హెలిప్యాడ్ వద్ద సీఎంకు స్వాగతం పలికిన సుగుణక్క



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 16 ప్రజా జ్యోతి:** చనాక--కొరాటా పంప్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం హెలిప్యాడ్ నుంచి కాన్వాయ్‌లో సీఎం వెంట కలిసి పంప్ హౌస్ వరకు వెళ్లారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి గారితో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. చనాక--కొరాటా పంప్ హౌస్ ప్రారంభంతో ఈ ప్రాంత రైతులకు సాగునీటి సమస్యలు తీరనున్నాయని నాయకులు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన జిల్లా అధికారులు, ప్రతినిధులు







**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 16, (ప్రజా జ్యోతి):** చనాక - కోరటా బ్యారేజ్ హతి ఘాట్ పంపు హౌస్ ప్రారంభిం చేందుకు ఆదిలాబాద్ జిల్లా కు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి హెలి ప్యాడ్ వద్ద పలువురు జిల్లా అ ధికారులు, ప్రతినిధులు, పార్టీ నాయకులు ఘణంగా స్వాగ తం పలికారు. జిల్లా కలెక్టర్ రా జర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్, ఏఎస్పీ కాజల్ సింగ్, ఐటిడిఏ ప్రాజె క్టు అధికారి యువరాజ్ మర్మాట్, ఆదిలా బాద్ ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, డిసిసి అధ్యక్షులు నరే ష్ జాదవ్, జిల్లా నాయకులు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పుష్ప గుచ్చం అందజేసి ఘణంగా స్వాగతం పలికారు. అనంత రం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు ని, ప్రభుత్వ సల హాదారు లు సుదర్శన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా స్వాగ తం పలికి బ్యారేజ్ ప్రారంభోత్స వంలో పాల్గొన్నారు.

**కంది శ్రీనివాస రెడ్డి....**

ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా కోరాట- చనాక మం డలం హతి ఘాట్ పంప్ హౌస్ ప్రారంభోత్సవానికి విచ్చిన తె లంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి హతి ఘా ట్ పంప్ హౌస్ వద్ద ఆదిలాబా ద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచా ర్జ్ కంది శ్రీనివాస రెడ్డి పుష్ప గు చ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువా తో సత్కరించారు. అనంతరం సీఎం వెంట ఆయన కాన్వాయ్ వరకు నడిచారు. అక్కడి నుం డి పంప్ హౌస్ వరకు సీఎం తో పాటు కలిసి వెళ్ళారు.

# జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం..



**-యువకుని ఔదార్యం పేదలకు అన్నదానం,గోసేవ**

**బోథ్, జనవరి 16 (ప్రజా జ్యోతి):** నేటి రోజులలో పుట్టిన రోజు వేడుకలను ఆడంబరం గా జరుపుకుంటూ దుబారా ఖర్చు చేస్తున్న ప్రస్తుత తరుణంలో దానికి భిన్నంగా సోనాల మండలంలోని సాకేర గ్రామానికి చెందిన యువ నాయకుడు జాదవ్ పవన్ వినూత్నంగా తన పుట్టినరోజులు జరుపుకున్నారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని ఈ సందర్భంగా సాకేర గ్రామములో కళావతి రక్త నిధి సెంటర్ ద్వార రక్తదాన శిబిరం ఏర్పాటు చేశాడు. ఈ రక్తదాన శిబిరంలో 25 మంది పలువురు రక్తదానం చేశారు. స్వయంగా తాను రక్తదానం చేయడమే కాకుండా భైంసా ఐక్యత సేవా సమితి ద్వారా అనాధలకు వృద్ధులకు అన్నదానం, గోమాతలకు పశుగ్రాసాన్ని అందించి అందరికీ ఆదర్శమయ్యాడు. జాదవ్ పవన్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం అనే దానితో ముందుకు వెళ్ళాలి అని రక్తదానం చేయడం వల్ల పురుషులలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది అని ఒక్క రక్తదానం ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందని, రక్తదానం చేయడం వల్ల రక్త కణాలను పొందిన వ్యక్తికి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా దాత ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలి అని పిలుపునిచ్చాడు. జన్మదిన సందర్భంగా భైంసా ఐక్యత సేవా సమితి ద్వారా గోవులకి పశుగ్రాసం, పేద ప్రజలకు అన్నదానం చేసే అవకాశం కల్పించిన ఐక్యత సేవాసమితికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని జాదవ్ పవన్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్సై శ్రీ సాయి,తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, సర్పంచ్ జాదవ్ మోతీ సింగ్, ఉప సర్పంచ్ రాథోడ్ భీమ్రావు, నాయకులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు...






# పోలీస్ స్టేషన్ లో రోడ్డు భద్రత హెల్మెట్ వినియోగం పైన అవగాహన కార్యక్రమం

**సారంగాపూర్, జనవరి 16,ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్, రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా “అరైవ్ అలైవ్ -- 2026” పేరిట 10 రోజుల రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు చేపట్టరు. ఈ కార్యక్రమం రెండో రోజులో భాగంగా, నిర్మల్ జిల్లా ఎస్పీ డా,, జానకీ షర్మిల ఐపీస్ ఆదేశాల మేరకు సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో సిబ్బంది తో సమావేశం నిర్వహించి, రోడ్డు భద్రత నియమాల హెల్మెట్ గురించి క్లుప్తంగా వివరించరు. అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించరు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నూర్వంత్, కానిస్టేబుల్స్ ప్రణీత్ రెడ్డి, వినిల్,మాధవ్, ఆకాష్,రమణ, శ్రీలత పాల్గొన్నారు.

# బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వి నతిపత్రం అందజేసినఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 16, (ప్రజా జ్యోతి):** అభివృద్ధిలో పూర్తిగా వెనుక బడి ఉన్న అసెంబ్లీ నియోజ కవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధు లు మంజూరు చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరా రు. గతంలో ఇచ్చిన హామీ మే రకు బోథ్ అసెంబ్లీ నియోజక వర్గంలో నీ సమస్యలను కూడా పరిష్కరించాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. బోథ్, ఆదిలా బాద్ అసెంబ్లీ నియోజకవర్గ రై తులకు సాగు నీరు అందించే లక్ష్యంతో నిర్మించిన చనాక- కొ రాట ఎత్తిపోతల పథకం ప్రా రంభోత్సవానికి వచ్చిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలిసి బో థ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప లు సమస్యలతో కూడిన ఒక వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవ ర్గం లోని ప్రధాన సమస్యలు కు ప్టి ప్రాజెక్టు టెండర్లు పూర్తి చే యాలని, పిప్పల కోటి భూ ని ర్వాసితులకు పరిహారం అంద జేయాలని, బజార్ హత్నూర్ మండలంలోని దేగామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం అందజేయాలని, బోథ్ నియో జకవర్గంలో నూతనంగా 60 చె రు వులు మంజూరు చేయాల ని, బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరారు. ఇది వరకే మంజూరు అయిన 28 చెరువులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని, పిప్రి, తేజా పూర్, బుగ్గారం, సుంకిడి లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు నిర్మాణ పను లు ప్రారంభించాలని, బరంపూ ర్ నుంచి మోర్ఖండి, సిరిచేల్మ నుంచి పెంబి వరకు రోడ్ల నిర్మా ణానికి ఫారెస్ట్ అనుమతులు ఇవ్వాలని, బోథ్ లో ఫైర్ స్టేష న్ ఏర్పాటు చేయాలని, బోథ్ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లిఖిత పూర్వకంగా విన్నవించా రు.



# నిర్మల్ "ప్రజా పాలన- ప్రగతి బాట" బహిరంగ సభ

**ఖానాపూర్ జనవరి 16( ప్రజా జ్యోతి) :** గత పాలకుల నిర్లక్ష్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరగాల్సినంత అభివృద్ధి జరగలేదని, పార్టీల కతీతంగా అభివృద్ధి చేస్తా నని శుక్రవారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో సంచలన వ్యాఖ్యలు చేశారు మొదట మాట్లాడిన సభాధ్యక్షులు స్థానిక నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి పలు కోరికలను సానుకూలంగా స్పందించి సభలో మంత్రులకు సూచించారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలను తన సొంత జిల్లా అయిన పాలమూరు జిల్లాతో సమానంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు మంజూరు చేస్తామన్నారు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా అభివృద్ధి పథంలో సాగేదని అన్నారు కానీ కారణాలు ఏవైనా ప్రాజెక్టులు పూర్తి కాలేదు. అందుకే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రాజెక్టుల పూర్తి కోసం కృషి చేస్తున్నాం మన్నారు ఆదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ మంజూరు అయినా ఎవరికి వారు తమ ప్రాంతానికే రావాలనుకోవడంతో యూనివర్సిటీ ఏర్పాటు జాప్యమైంది. చదువుల తల్లి జ్ఞాన సరస్వతి నిలయమైన బాసర ట్రిబుల్ ఐటీ లో యూనివర్సిటీకి ఏర్పాటు చేసుకుందాం మని ఇందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు కి సూచన చేస్తున్నా నన్నారు ఫిబ్రవరి మొదటి వారంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్షలు నిర్వహించాలని పెద్దలు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కి సూచన చేస్తున్నా నని తెలిపారు మీరు ఒక నివేదిక తయారు చేసి ఇవ్వండో ఆదిలాబాద్ కు కావాల్సిన అభివృద్ధి, రావాల్సిన నిధులను మంజూరు చేసుకుందాం సబికుల హర్షధ్వనాల మధ్య అన్నారు ఆదిలాబాద్ రైతాంగానికి నీళ్లు ఇవ్వాలంటే తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించాల్సిందే బడ్జెట్ సమావేశాల లోపు తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై సంపూర్ణ నివేదిక ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసూచన చేసారు తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించుకుందాం.. ప్రతీ చుక్కను ఒడిసిపట్టుకుని ఆదిలాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేసుకుందాం మని వివరించారు ఎర్రబస్సు తిరగని ఆదిలాబాద్ లో ఎయిర్ బస్ తిరిగేలా ఎయిర్ పోర్టును ఏర్పాటు చేసుకుందాం ఖకేవలం ఎయిర్ పోర్టు ఒక్కటే ఏర్పాటు చేసుకుంటే సరిపోదు ఆదిలాబాద్ లో అతిపెద్ద పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసుకుందాం పదివేల ఎకరాలుభూమి సేకరించి ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఎన్నికలు ముగిసాక అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళదామని తెలిపారు అభివృద్ధి విషయంలో రాజకీయాలు లేవూ ప్రజలకు మంచి జరగాలన్నదే మా ఆలోచన ప్రజల కోసం.. ప్రాంత అభివృద్ధి కోసం ఎవరినైనా కలవడానికి వెనకాడనని తాను పైరవీల కోసం ఎవరి దగ్గరకు వెళ్లను.. నాకు పర్సనల్ ఎజెండాలు లేవని వెల్లడించారు ఆనాటి పాలకులు చేసిన అప్పులు.. ఉతితాడుగా మారి ప్రజల ఊపిరి తీసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధానిని ఎన్నిసార్లయినా కలుస్తాని కేంద్రం నుంచి రావాల్సిన నిధులను మంజూరు చేయించుకుందామని దీనికిద బీజేపీ ప్రజా ప్రతినిధులు సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు పేదల



సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ఎజెండా అని రేవంత్ రెడ్డి అన్నారు ఆద్యాంతం ఉత్కంఠగా సాగిన ముఖ్యమంత్రి ప్రసంగం ఉత్తేజాన్ని ఇచ్చింది ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నాం పేదలకు సన్న బియ్యం అందిస్తున్నాం.. సన్నాబియ్యలకు లకు బోనస్ అందిస్తున్నాం రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అదేవిదంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం.. ఆర్టీసీ బస్సులకు ఆడబిడ్డలని యజమానులను చేశామని సిఎం అన్నారు మహిళా స్వయంసహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతున్నామని స్పష్టం చేసారు ప్రజలకు మంచి జరుగుతుంటే పదేండ్లు అధికారం అనుభవించినవాళ్లు చూసి ఓర్వలేకపోతున్నారని పరోక్షంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు నేను ఒడి పోయినవారి గురించి, పడిపోయిన వారి గురించి మాట్లాడదలచుకోలేదని సభలో చురకలు వేశారు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజలకు మంచి చేయడానికే కేటాయిస్తామని స్పష్టం చేశారు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు మంచి చేసేవారిని, అభివృద్ధి చేసే వారినే గెలిపించుకోండి గత ఎన్నికల్లో గెలిచాం.. రాబోయే ఎన్నికల్లో గెలుస్తాం మనీ దిమావ్యక్తం చేశారు రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తాం చనాక- కొరటా కు సీ. రామచంద్రా రెడ్డి పేరు, సదర్మట్ బ్యారేజీకి నర్సారెడ్డి పేరు పెట్టాలని నిర్ణయించామని అన్నారు ప్రజలకు సేవలందించిన ఆ ఇద్దరి పేర్లు రెండు ఖప్రాజెక్టులకు పెట్టాలని అధికారులకు సూచన చేస్తున్నా ముని సభా సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గెడెం నగేష్ నిర్మల్ శాసనసభ్యులు బీజేఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి మూదొల్ ల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఖానాపూర్ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా పార్టీ అధ్యక్షులు వెడ్మ భోజ్జు పటేల్ ఎమ్మెల్సీలు దండే విటల్ అంజిరెడ్డి నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జ్ పూచాడ శ్రీహర్రావు మాజీ రాష్ట్ర కేంద్ర మంత్రులు సముద్రాల వేణుగోపాల చారి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాజీ ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖ శ్యాం నాయక్ నిర్మల్ జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు అంజుమన్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ డి ఆర్ డి ఓ విజయలక్ష్మి ఆర్డిఓ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఆలయ ప్రాంగణంలోహనుమాన్ విగ్ర ఏర్పాటు చేసిన మాజీ కౌన్సిలర్ జన్నారం విజయలక్ష్మి,శంకర్



ఖానాపూర్ జనవరి 16 (ప్రజా జ్యోతి) ఖానాపూర్ పట్టణంలో శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ జంగల్ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం 12 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని అత్యంత వైభవంగా ఊరేగింపు చేసి ప్రాంగణంలో ప్రతిష్టించారు విగ్రహానికి మొదటగా ఆలయ అర్చకులు శశిధర్ శర్మ విగ్రహ దాత మాజీ కౌన్సిలర్ జన్నారం విజయలక్ష్మి శంకర్లతో పాటు ఆలయ కమిటీ అధ్యక్షులు కొక్కుల ప్రదీప్ పెద్దలు శ్యాం నాయక్ బి సి రాజన్న గుగ్గిల రాజేందర్ గౌడ్ భీమన్న జి దేవేందర్ శ్యాంసుందర్ తోట సుమిత్ తో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రాంగణం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు బాబా 29వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్నట్లు ఇప్పటికే దత్త పారాయణమ్ ప్రారంభమైందని నిర్వహకులు తెలిపారు



## హెల్మెట్ ధారణ.. ప్రాణానికి రక్షణ

-హెల్మెట్ ధరించు కుటుంబానికి రక్షణ కవచం కల్పించు

-అతివేగం అనర్థాలకు దారి

-ప్రయాణ సమయంలో సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలి

-నిద్రమత్తు జీవితాలు చిత్తు

-ఆలస్యమైన పర్వాలేదు అతివేగం వద్దు

-ఒంటి చేత ప్రయాణం వంటికి కాదు

-బోథ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ .డి. గురు స్వామి

**బోథ్, జనవరి 16 (ప్రజా జ్యోతి):** సోనాల మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఆర్టిఏ బోథ్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా ఆటో డ్రైవర్లకు శుక్రవారం రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ డి. గురుస్వామి మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలకే రక్షణ కాకుండా కుటుంబానికే రక్షణ కవచంలా నిలబడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. మత్తు సేవించి వాహనాలను నడప వద్దని తెలిపారు. అతివేగం అనర్థాలకు దారితీస్తుందని, ఆలస్యమైన సురక్షిత గా గమ్యాన్ని చేరాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంవి ఐ, అల్లే శ్రీనివాస్, ఏ ఏం వి ఐ, ఏం శ్వేత, ఇన్సూరెన్స్ అడ్వైజర్ భీమ్రావు పాటిల్, ఆర్టిఏ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుప్టీ ప్రాజెక్టు పనులు ప్రారం భించండి

**ముఖ్యమంత్రి కి విన్నవించిన డిసిసి అధ్యక్షుడు నరేష్ జాద వ్**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 16, (ప్రజా జ్యోతి):** బోథ్ నియోజక వర్గం లో ఉన్న కుప్టి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వినతి నరేష్ జాదవ్ కోరుతూ ఒక వి నతి పత్రం సమర్పించారు. ఆ దిలాబాద్ జిల్లా బోరజ్ మండ లంలోని చనాక- కోరాట బ్యా రేజ్ పంప్ హౌస్ ప్రారంభోత్స వానికి వచ్చిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆదిలా బాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ వర ప్రదాయని అయిన కుప్టి ప్రాజెక్ట్ ను నిర్మించాలని, ఆది లాబాద్ జిల్లా కేంద్రంలో డీసిసి ఆఫీసు కొరకు స్థలం కేటాయిం చాలని, జిల్లాలోని కొన్ని ము ఖ్యమైన రోడ్లు మంజూరు చే యాలని వినతి పత్రం సమ ర్పించారు.



# సీఎం రేవంత్ రెడ్డికి ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ రైతుల లేదు

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 16, (ప్రజా జ్యోతి):** ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చనాక కొరట ప్రాజెక్టు రాయల్ రాన్ కు రావడం సిగ్గుమాలిన చర్యని మాజీ మంత్రి జోగు రా మన్న అన్నారు. జిల్లా రైతాంగా నికి 50వేల ఎకరాలకు నీరు అందించాలనే సంకల్పంతో గ త బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీ ఆర్ పూర్తిస్థాయిలో ప్రాజెక్టు ని ర్మాణాన్ని చేపట్టి రైతులకు నీ రందించాలనే సంకల్పంతో కృ షి చేస్తుంటే బూటకపు హామీల తో అధికారంలోకి వచ్చిన కాం గ్రెస్ ప్రభుత్వం నేడు ఒక ఎక రాకు కూడా నీరు అందించలేని ట్రాయల్ రన్ చేయడం దానిని సీఎం ప్రారంభించడం సిగ్గుఅబశ్రీశ్రీమా లిన చర్య అని మాజీ మంత్రి జోగు రామన్న ధ్వజమెత్తారు. జిల్లా రైతాంగానికి అండగా ఉం టూ బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో సీఎం పర్యటన ముట్ట డి పిలుపునివ్వగా గురవారం అర్ధరాత్రి నుండే పోలీసులు ముందస్తులు అరెస్టులు చేయ డం అప్రజాస్వామికం అని



మాజీ మంత్రి జోగు రామన్న మండిపడ్డారు. భేల, జైనథ్, ఆ దిలాబాద్ మండల నాయకు లను ఎక్కడకక్కడ అరెస్టులు చేయడం సమంజసం కాదన్నా రు. రైతు ఒక్క ఎకరానికి కూ డా నీరు అందించలేని సీఎం పర్యటనను రైతులు వ్యతిరేకి స్తున్నారని అన్నారు. రైతు స మస్యలు పరిష్కరించడంపై ధ్యాస లేని ఈ ముఖ్యమంత్రి కేవలం ఎన్నికల దృష్టిలో పెట్టు కొని ట్రయల్ రన్ అంటూ మో సం చేయడం సమంజసం కాద న్నారు.స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ రైతుల పట్ల కనీస అవగాహన లేకుండా ట్రాయల్ రాన్ అడ్డు కోకపోవడం శోచనీయమన్నా రు.

# అక్రమ అరెస్టులతో తమ పోరా టాన్ని ఆపలేరు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 16, (ప్రజా జ్యోతి):** బి ఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన చేస్తున్న టువంటి నిరసన ఆం దోళన కార్యక్రమాలను ఈ అక్ర మ అరెస్టులతో ఆపలేరని మా జీ మంత్రి జోగు రామన్న ఆగ్ర హం వ్యక్తం చేశారు. సీఎం రే వంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా పర్యటన రైతుల పక్షాన మరో సారి పచ్చి మోసానికి దిగజా రుతున్నారని జోగు రామన్న పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ప ర్యటనను నిరసిస్తూ జిల్లా పోలీ సు యంత్రాంగం జోగు రామన్న ను హౌస్ అరెస్టు చేసినప్పటికి ని బి ఆర్ఎస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలతో కలిసి శాంతి నగర్ లోని ఆయన నివాసంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్య క్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వంలో రైతులు తీవ్ర ఇబ్బందు లను ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతు బంధు, రైతు బీమా లాంటి పథకాలను ఎ గ్గొట్టి మళ్లీ చనాక కొరటా ప్రాజె క్ట్ ట్రయల్ రన్ పేరుతో మరో సారి రైతులను మోసం చేయ డం తగదన్నారు. రైతులను మోసం చేస్తే సీఎం రేవంత్ రెడ్డి కి గోరి కట్టడం తప్పదని హెచ్చ రించారు. అడుగ డుగునా రై తులను మోసం చేసే సీఎం రే వంత్ రెడ్డిని ఆదిలాబాద్ ప ర్యటకు ఎన్నిసార్లు వచ్చినా అడ్డుకుంటామని అన్నారు. గ



త బిఆర్ ఎస్ ప్రభుత్వంలో 60 వేల ఎకరాలకు నీరు అందించే దిశగా చనాకాకొరాటా ప్రాజెక్టు పనులను పూర్తి చేసే ఆలోచన లో గత ప్రభుత్వం జిల్లా అధి కారులతో ట్రాయల్ రన్ చేసిం దన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కేవలం ఎన్నికల్లో ఓట్ల కోసం మరోసారి రైతులను మోసం చేస్తూ ట్రాయల్ రన్ ప్రారంభో త్సవం చేయడం సిగ్గుచేటు అ న్నారు. ఒక్క ఎకరానికి కూడా నీరు అందించలేని ప్రాజెక్టు కు ప్రారంభోత్సవం ఎందుకనీ సీ ఎం రేవంత్ రెడ్డి ని జోగు రామ న్న ప్రశ్నించారు. ఇకనైనా మో సపూరిత హామీలు ప్రకటనలు మానుకోకుంటే బి ఆర్ఎస్ పా ర్టీ ఆధ్వర్యంలో ఆందోళన కా ర్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# ముందస్తు అరెస్టయిన మాజీ మంత్రి జోగు రామన్న ని పరా మర్శించిన బోథ్ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 16, (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప ర్యటనను అడ్డుకుంటామని పి లుపు నిచ్చిన ఆదిలాబాద్ జి ల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షు లు, మాజీ మంత్రి జోగు రామ న్న ని పోలీసులు అర్ధరాత్రి అక్ర మంగా ముందస్తు హౌస్ అరె స్టు చేయడంతో బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ జోగు రామ న్న ఇంటికి చేరుకున్నారు. జో గు రామన్న ను ఎమ్మెల్యే అని ల్ జాదవ్ పరామర్శించి కొద్ది సేపు మాట్లాడారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారం కొరకు కొట్లాడుతు న్న ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్టులు చేయడం సరికాదని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ప్రశ్నించే మాజీ మంత్రి జోగు రామన్న ని అర్ధ రాత్రి పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం సిగ్గు చేటన్నారు.

# మాజీ మంత్రి జోగు రామన్న ఇంటి వద్ద అర్ధరాత్రి పోలీసుల హైడ్రామా

**జోగు రామన్న హౌస్ అరెస్ట్**



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 16,( ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ లో ఉంటున్న మా జీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ జి ల్లా అధ్యక్షుడు జోగు రామన్న ఇంటి వద్ద పోలీసులు హై డ్రా మా చేశారు. శుక్రవారం తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ నుముల రేవంత్ రెడ్డి ఆదిలా బాద్ జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో సీఎం పర్యటనను అడ్డుకుంటామని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న ముంద స్తుగా హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పోలీసులు ముంద స్తు జాగ్రత్తగా జోగు రామన్నను హౌస్ అరెస్ట్ చేశారు. ఒక రోజు ముందుగా గురువారం అర్ధరా త్రి జోగు రామన్న ఇంటి వద్ద పోలీసు బందోబస్తు ను ఏర్పా టు చేసి ఆయనను హౌస్ అరె స్టు చేశారు. బయటకు వెళ్లకుం డా అడ్డుకున్నారు. అయినప్ప టికీ జోగు రామన్న పార్టీ నా యకులు, కార్యకర్తల తో శుక్ర వారం తన ఇంటి వద్ద నే నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి కి, కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# పొన్కల్ సర్పంచును సన్మానించిన సీఎం

**మామడ జనవరి 17 (ప్రజా జ్యోతి):** మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో రూ.676 కోట్లతో పూర్తి చేసిన సదర్మాట్ బ్యారేజ్ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్కల్ సర్పంచ్ చిట్యాల లక్ష్మిని శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఆయనతో పాటు మంత్రులు జూపల్లి కృష్ణరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, నిర్మల్ మీూా మహేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి ఇంద్రకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# జాతీయ సైనికుల దినోత్సవం

**విశ్రాంత ఆర్మీ జవాన్ కు కాలనీ వాసుల సన్మానం**

**నిర్మల్, జనవరి 16 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో జాతీయ సైనికుల దినోత్సవం సందర్భంగా నిర్మల్ పట్టణం లోని శ్రీనగర్ కాలనీకి చెందిన అశోక్ రావు విశ్రాంత ఆర్మీ జవాన్ ను కాలనీ వాసులు శాలువాతో ఘనంగా సన్మానించారు. దేశ రక్షణకు అంకితమై, అంకితభావంతో సేవలను అందించిన సైనికులను గౌరవించడం తమ అదృష్టంగా భావిస్తామని కాలానీవాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, బొద్దుల భాను , రాజు, రాకేసింగ్ లు పాల్గొన్నారు.



# రిమ్స్ లో డాక్టర్ పోస్టుల భర్తీకి 23న ఇంటర్వ్యూలు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 16,( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ వైద్య కళాశాలలో వివిధ పోస్టులకు ఈనెల 23న ప్రత్యేక ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ట్లు రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ ఒక ప్రకటనలో తెలిపా రు. రిమ్స్ ప్రభుత్వ వైద్య కళా శాలలో వివిధ విభాగములలో డాక్టర్ పోస్టులను భర్తీ చేసేందు కు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యు కేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఆదేశాలు జారీ చేసింద ని, దానికి అనుగుణంగా జిల్లా కలెక్టర్ ఆదిలాబాద్ అనుమతి తో రిమ్స్ ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగములలో ఈ పోస్టులకు వ యస్సు విద్యార్హతలు ఎంబిబిఎస్, ఎండి ,ఎంఎస్, డిఎన్బి ఇతర పూర్తి వివరాలకు రిమ్స్ ఆదిలాబాద్ డాట్ ఆర్గనైజేషన్ యాప్ ,తెలంగాణ ప్రభుత్వం వెబ్ సైట్ లో పొందపరచబడి ఉన్నాయని, అర్హులైన వైద్య అ భ్యర్థులు ఈ నెల 23 ఉదయం 10:30 నుండి సాయంత్రం నా లుగు గంటల వరకు డైరెక్టర్ ఆ ఫ్ రిమ్స్ ఆదిలాబాద్ కార్యాల యము, రిమ్స్ మెడికల్ కళా శాలలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించబడునని, అర్హత గల వైద్య అభ్యర్థులు తమ ఒ రిజినల్ ధృవ పత్రాలతో హాజ రుకావాలని రిమ్స్ డైరెక్టర్ జ యసింగ్ రాథోడ్ కోరారు.

# ఎన్నికలు ఏవైనా బీజేపీ ని ఆశీ ర్వదిస్తున్న ప్రజలు : ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 16, (ప్రజా జ్యోతి):** బీజేపీ సుపరిపాలన అందిస్తుం దన్న ప్రజల నమ్మకం మహారాష్ట్రలో మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయంతో మరో మారు రుజువయిందని ఎమ్మెల్యే పా యల్ శంకర్ అన్నారు. మహారాష్ట్ర లోని ముంబై తో పాటు ఇతర మున్సిపాలిటీలో బీజేపీ దాని అనుబంధ పార్టీలు విజయం సాధించడంతో ఆదిలాబాద్ లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు చేపట్టారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట బీజేపీ శ్రేణులు చేపట్టిన సంబరాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్ తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా టపాసులు కాలుస్తూ, స్వీట్లు పంచుకుని విజయోత్సవ సంబరాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. దేశంలో ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీ విజయ డంకా మోగిస్తుందన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలతో పాటు మహారాష్ట్రలో ముంబై తో పాటు ఇతర మున్సిపాలిటీలో బీజేపీ పార్టీతో పాటు దాని అనుబంధ పార్టీలు 85 శాతానికి పైగా గెలుపొందడం చూస్తే మరోమారు బీజేపీ కి ప్రజలపై ఉన్న నమ్మకానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ ఎన్నికల ఫలితాలే



త్వరలో తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సైతం బీజేపీ కి ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. దేశంలో భవిష్యత్తు అంతా భారతీయ జనతా పార్టీ దేనని పేర్కొన్నారు. దేశంలో సురక్షిత పాలన సాగుతోందంటే అది భారతీయ జనతా పార్టీ, ప్రధాని నరేంద్ర మోడీ పాలనలోనే సాధ్యమని వెల్లడించారు. మునిసిపాలిటీలో కానీ, పంచాయతీలో కానీ కేంద్ర ప్రభుత్వమే ఇస్తున్న నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ పార్టీ నాయకులు, లాలా మున్నా ఆకుల ప్రవీణ్ . నగేష్ దినేష్ మటోలియా భీమ్సేన్ రెడ్డి వేద వ్యాస్ శివ కుమార్ .కార్తీక్ . కృష్ణ యాదవ్ . గట్టిగా క్రాంతి పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధియే ప్రజాప్రభుత్వం ప్రధాన ధ్యేయం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 16 ,( ప్రజాజ్యోతి ):** సబ్బండ వర్గాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శుక్రవారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా నూతన రేషన్ కార్డులు అందివ్వడంతోపాటు, ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి ఎన్నో రకాల పథకాలతో రాష్ట్ర ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే కాకుండా, మహిళా సంఘాల సభ్యులను వెయ్యి బస్సులకు యజమానులను చేశామని గుర్తు చేశారు. వెయ్యి కోట్ల రూపాయల విలువైన భూమిని హైదరాబాద్ నడి బొడ్డున మహిళా సంఘాలకు కేటాయించి, వారి ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. జిల్లా ప్రజల కోరిక మేరకు బాసరలో యూనివర్సిటీను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగానికి సంపూర్ణంగా సాగునీరు అందిస్తామని వెల్లడించారు. ఇండ్లు లేని పేదలకు నిలువ నీడ కల్పించేందుకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని వివరించారు. అదిలాబాద్ జిల్లాలో పదివేల ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక వాడను నెలకొల్పుతామని చెప్పారు. దీని ద్వారా జిల్లా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పాలమూరు జిల్లాతో సమానంగా నిర్మల్ జిల్లాకు నిధులు కేటాయించి జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చనక కొరాట, సదర్మాట్ బ్యారేజీల ద్వారా వీడు భూములు సస్య శ్యామలమవుతాయని తెలిపారు. ఖఅనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మహిళా సంఘాలకు రుణాల చెక్కులను ముఖ్యమంత్రి, మంత్రులు,



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లు కలిసి అందించారు. నిర్మల్ ఉత్సవాల గోడ ప్రతులను ఆవిష్కరించారు.

### రైతాంగానికి సంపూర్ణంగా సాగునీరు అందిస్తాం

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిదరాష్ట్రంలోని రైతాంగానికి సంపూర్ణంగా సాగునీరు అందిస్తామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యమని అన్నారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి సాగునీరు అందిస్తామని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రాజెక్టులన్నింటిని ఆధునికరిస్తామని వివరించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మిగిలి ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తిచేస్తూ వస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పేదవారికి అందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పేదల ఉన్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇల్లు లేని పేద వారందరికీ సొంతింటి కలను నెరవేర్చాలన్న ఉద్దేశంతో నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించామని చెప్పారు. అంతకుముందు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని ప్రాజెక్టులన్నింటినీ ఆధునీకరించాలని కోరారు.

# చిత్త శుద్ధి లేని నాయకులు , తమ నాయకుడు కొప్పంటే మా నాయకుడే గొప్ప...

**మామడ జనవరి 17 (ప్రజా జ్యోతి):** మామడ మండలం లోని పొన్కల్ గ్రామంలో సదర్మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఎన్నో రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న పొన్కల్ గ్రామ మండలం గురించి ముఖ్యమంత్రి గారికి ప్రపోజల్స్ ఇచ్చారు. అలాగే ఈ సదర్మాట్ బ్యారేజీ కి శ్రీ నాగ దేవత సదర్మాట్ బ్యారేజీ అనే పేరును




ప్రకటిస్తే బాగుంటుంది అన్ని గ్రామ ప్రజలాందరి కోరిక , ఈ ప్రస్తావనను సైతం ముఖ్యమంత్రి దృష్టికి స్పష్టంగా తీసుకు వెళ్లారా లేదా అనేది మన లోకల్ నాయకుల పై బిన్న అభిప్రాయాలు వస్తున్నాయి ఇది ఏం అయినపటికి నిరాశ గా మిగిల్చిన ప్రకటన సదర్మాట్ బ్యారేజీ పేరు.

# ప్రజా పాలనకు మద్దతుగా మహిళా సంఘాలు

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**

**బోథ్, జనవరి 16 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నిర్మల్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ కు, ప్రజాపాలనకు మద్దతుగా భారీ ఎత్తున మహిళా స్వయం సహాయక సంఘాలు బోథ్ మండల వ్యాప్తంగా బయలుదేరారు. ఈ సందర్భంగా ధన్నూర్ (బి) గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి బహిరంగ సభకు శ్రేణులను తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అనుముల రేవంత్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయని, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తూ మహిళలను కోటీశ్వరులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పంతో ఉన్నారని ఆ దిశగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, పంట కొనుగోలు వంటి ఎన్నో పథకాలు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైపు మహిళా సంఘాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధన్నూర్ బి గ్రామ ఉపసర్పంచ్ కారం సుజాత, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# ఘనంగా జన్ కళ్యాణ్ కారి దివస్ సభ

**నిర్మల్, జనవరి 16 ( ప్రజా జ్యోతి):** బీఎస్పీ అధినేత బెహన్ జీ 70 వ జన్మదినం సందర్బంగా జన్ కళ్యాణ్ కారి దివస్ బహిరంగ సభ ని జరపడం జరిగింది. ఈ సభ కి ఆదిలాబాద్ జోన్ పరిధి లో నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథి గా రాష్ట్ర కో ఆర్డినేటర్ ఎం బాలయ్య ప్రత్యేక అతిథి గా రాష్ట్ర కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం హాజరయ్యారు. వీరితో పాటు జోనల్ ఇంచార్జి లు గంగాధర్ గైని అడ్వకేట్ నీరది ఈశ్వర్ కాదశి రవీందర్ లు హాజరయ్యారు. బెహన్ జీ 70 వ జన్మదిన బహిరంగ సభ లో బాలయ్య అడ్వకేట్ నిషాని రామచంద్రం లు మాట్లాడి బెహన్ జీ ముఖ్య మంత్రి గా ఉన్న సమయం లో ఉత్తర్ ప్రదేశ్ లో మాయావతి చేసిన అభివృద్ధి గురుంచి చెప్పారు. అనంతరం అడ్వకేట్ నిషాని రామచంద్రం ప్రసంగం కి ప్రభావితం అయి చాలా మంది పార్టీ లో చేరినారు. ఐఈ కార్యక్రమం లో నిర్మల్ జిల్లా ఇంచార్జీ ఎస్. కే.లక్ష్మి, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి లు కోమిరే పోశెట్టి, పాముల హరినాథ్, నిజామాబాదు జిల్లా ఇంచార్జి కోమిరే సుధాకర్, మంచిర్యాల జిల్లా ఇంచార్జిలు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు,జగిత్యాల జిల్లా ఇంచార్జి లు చిర్ర శంకర్, బత్తుల లక్ష్మణ్,నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్ర ప్రసాద్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ రత్నపురం రమేష్, నిజామాబాదు జిల్లా అధ్యక్షులు సింగదే పాండు,జగిత్యాల జిల్లా అధ్యక్షులు బొల్లంపెల్లి సంపత్ కుమార్ ఆసిఫాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ముదస్సిన్ హుస్సేన్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.